www.aksharadarbar.com
బుధవారం 10, జూలై 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక : 134 | పేజీలు : 05 | వెల : 05

- బాధ్యతల స్వీకరణ
- శుభాకాంక్షల వెల్లువ

02

ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిగా నిర్మల

- రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి
- ఆర్ఆర్ఆర్ అంతటికీ ఒకే నెంబర్
- ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం
- ఎన్ హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న వివిధ జిల్లాల కలెక్టర్లు

02

భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి

లోపాలను సరిదిద్దాకే రైతు భరోసా

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రైతు భరోసాపై మార్గదర్శకాలకు వర్క్ షాప్ లు
- ఖమ్మం నుంచి అభిప్రాయ సేకరణకు శ్రీకారం
- భట్టితో పాటు పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొంగులేటి

02

తెలంగాణ రాష్ట్ర డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ ను నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ రవిగుప్తాను హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ చేసింది. డీజీపీ నియామకంపై మంగళవారమే ఉత్తర్వులు రావాల్సి ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ పర్యటన కారణంగా బుధవారానికి వాయిదా పడింది. జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఏపీ కేడర్ కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పని చేశారు. అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. మహబూబ్ నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా పని చేశారు. అనంతరం ఢిల్లీ సీబీఐలో, 2004 నుంచి 2006 వరకు గ్రేహౌండ్స్ లో పని చేశారు. ఆ తర్వాత డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్ లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పని చేశారు. ఆ తర్వాత వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన వరంగల్ డీఐజీగా విధులు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజలకు జితేందర్ సుపరిచితులు కావటం విశేషం. ఏపీ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజులెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ లో బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం హైదరాబాద్ కమిషనరేట్ లో ట్రాఫిక్ అదనపు కమిషనర్ గా పని చేశారు. తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీఐజీగా, జైళ్ల శాఖ డీజీగా పని చేశారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబర్ లో పదవీ విరమణ చేయనున్నారు. డీజీపీగా ఆయన 14 నెలలు కొనసాగే అవకాశముంది. - అక్షర దర్బార్, హైదరాబాద్

వరంగల్‌కు జితేందర్ సుపరిచితుడు

రాష్ట్ర డీజీపీగా జితేందర్

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- 1992 ఏపీ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి
- ఉద్యమ సమయంలో వరంగల్ డీఐజీగా సేవలు
- హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా రవిగుప్తా బదిలీ

05

భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- 15 మంది అధికారులకు స్థాన చలనం
- అదనపు డీజీపీగా మహేష్ భగవత్
- గ్రేహౌండ్స్ ఏడీజీగా స్టీఫెన్ రవీంద్ర
- ఏసీబీ డైరెక్టర్ గా తరుణ్ జోషి
- రాచకొండ సీపీగా సుధీర్ బాబు
- మెదక్, వనపర్తి జిల్లాలకు కొత్త ఎస్పీలు

05

- రైతులతో కలెక్టర్లు నేరుగా మాట్లాడాలి...
- ఆర్ఆర్ఆర్ అంతటికీ ఒకే నెంబర్
- ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం
- ఎన్ హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న వివిధ జిల్లాల కలెక్టర్లు

భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి

అక్షర దర్బార్, హైదరాబాద్: జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలని అన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని ఈ సందర్భంగా కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులను పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. ముఖ్యమంత్రి తెలిపారు. నాగ్ పూర్– విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్ పూర్– విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు.

సమన్వయంతో ముందుకు సాగండి

ఆర్మూర్– జగిత్యాల– మంచిర్యాల, విజయవాడ–నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని సీఎం సూచించారు.

రెండు నెలల్లో విస్తరణ పనులు

హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ఓఎస్డీలు శేషాద్రి, మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో 38.2 కిమీ

మంచిర్యాల – వరంగల్ – ఖమ్మం – విజయవాడ కారిడార్ భూ సేకరణ పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై సమీక్షలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డీఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆర్డీఓ కృష్ణవేణి, పర్యవేక్షకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాశ్వతంగా భూములు కోల్పోవాల్సి వస్తున్నందున వారికి పరిహారం గరిష్టస్థాయిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈ నెలాఖరులోగా పూర్తి వివరాలతో పాటు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మంచిర్యాల – వరంగల్ – ఖమ్మం – విజయవాడ కారిడార్ వరంగల్ జిల్లాలో 38.2 కిలోమీటర్ల మేర రహదారి వెళ్తున్నదని, అందులో 160 హెక్టార్లకు భూ సేకరణ చేసి అవార్డులు పాస్ చేసి 168 మంది లబ్ధిదారులకు రూ.10.38 కోట్ల పరిహారం అందించి భూ స్వాధీనం చేసుకున్నామన్నారు. ధరల వ్యత్యాసం వల్ల మిగిలిన రైతులు భూమి ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. ధరలు హెచ్చింపు విషయంలో మెగా టెక్స్ టైల్ పార్క్ భూ సేకరణ, రైల్వేకు సంబంధించిన ధరలను పరిగణలోకి తీసుకొని ఇదివరకే పరకాల ఎమ్మెల్యే, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో కలిసి రైతులతో చర్చించడం జరిగిందన్నారు. పరకాల ఎమ్మెల్యే, ఎన్ హెచ్ ఏఐ అధికారులతో కలిసి మరోమారు రైతులతో చర్చించి ఈనెల చివరిలోగా భూ సేకరణను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిగా నిర్మల

అక్షర దర్బార్, ఏనుమాముల: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పోలెపాక నిర్మల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన నిర్మల పదోన్నతిపై వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీగా నియమితులయ్యారు. గతంలో ఈ మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీగా పని చేసిన సంగయ్య ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుంచి ఇక్కడ సెక్రటరీ పోస్ట్ ఖాళీగా ఉంది. బాధ్యతలు చేపట్టిన నిర్మలను ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సంబంధిత సెక్షన్ల ప్రతినిధులూ నిర్మలను మార్కెట్ కార్యాలయంలో కలిసి ఆహ్వానం పలుకుతూ పూలబోకే అందజేశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, ఛాంబర్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మడూరు వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్, కార్యవర్గ సభ్యులు, సంబంధిత సెక్షన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

లోపాలను సరిదిద్ది
రైతు భరోసా

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రైతు భరోసాపై మార్గదర్శకాలకు వర్క్ షాప్ లు
- ఖమ్మం నుంచి అభిప్రాయ సేకరణకు శ్రీకారం
- భట్టితో పాటు పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొంగులేటి

అక్షర దర్బార్, ఖమ్మం: రైతుభరోసా మార్గదర్శకాల కోసం క్షేత్రస్థాయిలో ప్రభుత్వమే కదిలింది. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం బుధవారం ఖమ్మంలో అభిప్రాయసేకరణ చేపట్టింది. రైతుబంధు పథకం అమలులో తలెత్తిన లోపాలను సరిదిద్ది చిన్న, సన్నకారు రైతులకే పెట్టుబడి సాయం అందేలా చూస్తామని భట్టివిక్రమార్క భరోసా ఇచ్చారు. తొలుత ఉమ్మడి జిల్లాలవారీగా ప్రజలు, రైతు సంఘాల నుంచి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాక తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. సాగు రంగాన్ని కాపాడుకుని దానిపై ఆధారపడ్డ కర్షకులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఖమ్మంలో రైతు భరోసాపై అభిప్రాయసేకరణ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరావులతో కలిసి పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామన్న ఆయన రాష్ట్ర వనరులు, సంపదను ప్రజలకే పంచుతామని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. రైతులు పెద్దఎత్తున ఆధారపడిన సాగు రంగాన్ని కాపాడుకుందాం. పంటలకు పెట్టుబడి సాయం కోసం రైతుభరోసా ఇస్తామని చెప్పాం. అమలు చేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇప్పటికే రైతుబంధు కింద రైతులకు నిధులు విడుదల చేశాం. ఈ నెలలోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం. రైతు భరోసా విధివిధానాల కోసం కేబినెట్ సబ్‌కమిటీ నియమించాం. రైతుభరోసా విధివిధానాలపై అభిప్రాయాలు సేకరిస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు

అన్నదాతకు చేయూతనిచ్చేందుకే

చిన్న, సన్నకారు రైతులకు చేయూతనిచ్చేందుకే ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలు తమ మనసుల్లోని ఆలోచనలను నిస్సందేహంగా తమతో పంచుకోవాలని సూచించారు. ప్రజల ఆలోచనల మేరకు ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఆర్థిక నష్టాన్ని ప్రజలు గమనించారని, చిన్న, సన్నకారు రైతులకు చేయూత నిచ్చేందుకే ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. రైతుల అభిప్రాయాల సేకరణ తర్వాతే ప్రభుత్వం ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.

అర్హులకే సంక్షేమ ఫలాలు

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పథకాలన్నీ అనర్హులకు అందేలా లోపభూయిష్ఠంగా ఉన్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆక్షేపించారు. అలాంటి వాటిని సరిదిద్ది పారదర్శకంగా అర్హులకే సంక్షేమ ఫలాలు అందిస్తామని తేల్చి చెప్పారు. వర్క్‌షాప్‌లో చర్చలు, అభిప్రాయాలు, సూచనలను సదస్సు జరిగిన రెండ్రోజుల్లో నివేదిక రూపంలో కలెక్టర్లు వ్యవసాయ శాఖకు పంపిస్తారని, రైతుభరోసా ఎవరికి ఇవ్వాలనే విధివిధానాలు, అర్హతలపై అభిప్రాయాలు సేకరించిన తర్వాత మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చిస్తుందని ఆయన చెప్పారు.

అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ సాధ్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సైబర్ మోసగాళ్ల బారి నుండి ప్రజలు మోసపోకుండా అవగాహన కల్పించే పోస్టర్లను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఎస్పి ఆవిష్కరించారు. సైబర్ నేరస్థులపై నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనధికార లింకులకు స్పందించరాదన్నారు. ఆధార్ వివరాలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు ఎవరికి వెల్లడించరాదని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలు అపరిచితులతో పంచుకోరాదని, సైబర్ క్రైం బారిన పడితే, సత్వరంగా పిర్యాదు చేస్తే డబ్బు రికవరీ అయ్యే అవకాశం ఉందని ఎస్పి గారు తెలిపారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో గానీ, 1930 టోల్‌ఫ్రీకు కానీ, ఎన్సీఆర్పీ పోర్టల్‌లో గానీ ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రధానంగా ప్రజలు సైబర్ నేరాలకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై ప్రజలతో పాటు విధ్యార్థులు, యువతకు తెలియజేప్పే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ బాబు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది, స్వామిగౌడ్, అనిల్ పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

మోడీ దిష్టిబొమ్మ దహనం

పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్

అక్షర దర్బార్, నర్సంపేట : నీట్ పేపర్ లీకేజ్ కి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పీడీఎస్ యూ పీవైఎల్ ఆధ్వర్యంలో పీఎం మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్, పీడీఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ.. నీట్ లీకేజీపై దేశవ్యాప్త ఆందోళనలు జరిగినా ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ఎన్టీఏ చైర్మన్ రాజీనామా చేయాలన్నారు. లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటస్వామి, భిక్షపతి, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు మల్లన్న, పీడీఎస్ యూ డివిజన్ నాయకులు రాజేష్, ఉషా కిరణ్, అఖిల్, శివ ప్రశాంత్, రవి, అఖిల, పవిత్ర, పావని, శ్యామల, మహేందర్, కిరణ్, శ్యాము, అనిల్, రవి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న పీడీఎస్ యూ, పీవైఎల్ నాయకులు

ఏటీఎం మిషన్ ఎత్తుకెళ్లిన దొంగలు

- మిషన్ లో రూ.3.95 లక్షల నగదు
- కామారెడ్డి జిల్లాలో ఘటన

అక్షర దర్బార్, కామారెడ్డి: ఏటీఎంలోకి చొరబడిన దుండగులు... ఏకంగా ఏటీఎం మిషిన్‌ను ఎత్తుకెళ్లిన ఘటన కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఏటీఎంలో రూ. 3.95 లక్షల నగదు ఉన్నట్లు తెలిసింది. ఘటనా స్థలాన్ని బాన్సువాడ డీఎస్పీ సత్యనా రాయణ, సీఐ నరేష్ పరిశీలించారు. తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో వచ్చిన దుండుగులు.. కేవలం మూడు నిమిషాల్లోనే ఏటీఎంను ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఎస్సై మోమన్‌రెడ్డి కథనం ప్రకారం.. మంగళవారం తెల్లవారు జామున 3 గంటలా 20 నిమిషాల సమయంలో దొంగలు చాకచక్యంగా ఏటీఎంలోకి చొరబడి డబ్బులతో సహా ఏటీఎం మెషిన్‌ను ఎత్తుకెళ్లారు. ఏటీఎంలో రూ. 3.95 లక్షలు ఉన్నాయని, ఏటీఎం సహా నగదు దొంగలు ఎత్తుకెళ్లినట్టు బ్రాంచి చీఫ్ మేనేజర్ మోహన్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల రికార్డులను పరిశీలించగా.. ఏటీఎం ఎత్తుకెళ్లిన దొంగలు మహారాష్ట్ర వైపు వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. త్వరలోనే దుండగులను పట్టుకుంటామని తెలిపారు. ఏటీఎంను ధ్వంసం చేసి నగదు ఎత్తుకెళ్లిన ఘటనలు చూశాం కానీ.. ఏకంగా ఇపుడు మిషిన్‌ను ఎత్తుకెళ్లటం సంచలనం కలిగించింది.

నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన వరికెల కిషన్ రావు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి నూతన సీఐగా వచ్చిన వద్లూరి క్రాంతికుమార్ ను బుధవారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. రైతులకు ఏమైనా సమస్యలు వస్తే సామరస్యంగా పరిష్కరించాలని ఈ సందర్భంగా సీఐని కోరారు. ఆయనతోపాటు నడికూడ మండల అధ్యక్షులు వంకె రాజు తదితరులు ఉన్నారు.

గిర్నిబావిలో మాట్లాడుతున్న ఎంసీపీఐ (యూ) మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్

బస్సులో పట్టా పాస్ బుక్ పోగొట్టుకున్న రైతు

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన బాషిక రవీందర్ పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో హనుమకొండ నుండి ధర్మారం వస్తున్న క్రమంలో పట్టా పాస్ బుక్ పోగొట్టుకున్నట్లు గుర్తించారు. దీంతో ఎంత వెతికినా దొరకకపోవడంతో పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని, అధికారులు స్పందించి తన వ్యవసాయ పట్టా పాసుబుక్ జారీ చేయుటకు పరకాల ఎస్ హెచ్ ఓ నుండి ఫిర్యాదు కాపీ ఇవ్వాల్సిందిగా పోలీసులను కోరినట్లు తెలిపారు.

నర్సంపేట మినీ స్టేడియానికి ఓంకార్ పేరు పెట్టాలి

ఎంసీపీఐ (యూ) మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్

అక్షర దర్బార్, దుగ్గొండి: నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియానికి మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పేరు పెట్టాలని ఎంసీపీఐ (యూ) మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గిర్నిబావిలోని జిఆర్ బీ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడారు. నిత్యం పేదల పక్షాన పోరాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పాటుపడిన మహానుభావుడు ఓంకార్ అని గుర్తు చేశారు. నర్సంపేట ప్రజలకు ఓంకార్ అందించిన సేవలకు గుర్తింపుగా నర్సంపేటలోని మినీ స్టేడియానికి ఆయన పేరు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కుటుంబ బాబురావు, పెద్దల రమేష్, కొమురయ్య, రాజాసాహెబ్, సిరిబొమ్మల సుధాకర్, సిరిబొమ్మల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

కబ్జా కోరల్లో చింతగండి చెరువు కాల్వ, రహదారి

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండలంలోని సూరారం లక్ష్మీపూర్ శివారులోని చింతగండి చెరువు కాలువ, రహదారి ఆక్రమణకు గురైందని ఆ ప్రాంత రైతులు బుధవారం తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గత కొంతకాలంగా చింతగండి చెరువు కాల్వను, రహదారిని కొంతమంది ఆక్రమించి కింది శివారులోని రైతులకు నీరు రాకుండా ఆక్రమించారని, వెంటనే నక్ష ప్రకారం కాల్వను రహదారిని తీసి న్యాయం చేయాలని సుమారు 30 మంది రైతులు తహసీల్దారుకు తమ గోడును వెల్లబోసుకున్నారు. కింది ప్రాంత రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తమ పంట పొలాలు బీడు పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వినతిపత్రం ఇస్తున్న రైతులు

తొర్రూరులో 'మద్యం' దందా..!

- సిండికేట్ సింబల్స్ తో బెల్ట్ షాపులకు అక్రమ అమ్మకాలు
- ఒక్కో బాటిల్‌పై అదనంగా రూ.60 వసూలు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- షాపుల ముందు నో స్టాక్ బోర్డు పెట్టి, వెనక నుంచి బెల్ట్ షాపులకు తరలింపు

అక్షర దర్బార్,తొర్రూరు: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో మద్యం సిండికేట్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. వైన్స్ షాపుల నుంచే వ్యాపారులు సిండికేట్ బ్రాండింగ్ తో బాజప్తా దందా సాగిస్తున్నారు. ఇదంతా తెలిసిన ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. ప్రతి క్వార్టర్ బాటిల్ పై బ్రాండ్ ను బట్టి సొంతంగా ఓ రేటును నిర్ణయించి తమ షాపుల పేర్లలోని అక్షరాలను కలుపుతూ స్టిక్కరింగ్ కొడ్ ను సీసాలపై వేసి బెల్ట్ షాపులకు అమ్ముతున్నారు. బెల్ట్ షాపుల్లో స్టిక్కరింగ్ ఉన్న మద్యం అమ్మేలా మొదట వైన్స్ షాపు నిర్వాహకులు ఒప్పందం కుదుర్చుకుంటారు. సిండికెట్ స్టిక్కర్లు ఉన్న మద్యం మాత్రమే తమ ఏరియాలో విక్రయించాల్సి ఉంటుంది. అలా కాదని వేరే ప్రాంతం నుంచి బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యాన్ని తీసుకొస్తే సిండికేట్ నిర్వాహకులు చర్యలు తీసుకుంటారు. నిబంధనలను ఉల్లంఘిస్తే బెల్ట్ షాపు నిర్వాహకులకు మరో వైన్స్ షాపు యజమానులు మద్యం ఇవ్వరు. మద్యం వ్యాపారుల మధ్య తేడాలు రాకుండా స్టిక్కరింగ్ వేసిన మద్యాన్ని బెల్ట్ షాపులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. వైన్స్ షాపు నిర్వాహకులు వైన్స్ షాపులో బీర్లు లేవంటూ షాపు ముందు నోటీస్ బోర్డులు ఏర్పాటు చేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ప్రతి బీరు సీసాపై ఎమ్మార్పీ రేటుకు మించి అదనంగా రూ.20 వసూలు చేస్తున్నారు. వైన్ షాపులో దొరికే ప్రతి బ్రాండ్ పై రూ.20 నుంచి 40 రూపాయలకు బెల్ట్ షాపులకు అమ్ముతూ జేబులు నింపుకుంటున్నారు. యువకులు ఎక్కువగా కేఏఫ్ లైట్ బీరుకు అదనంగా రూ. 40 జోడించి వైన్ షాపులకు సరఫరా చేస్తే బెల్ట్ షాపు నిర్వాహకులు సొంత రేటును నిర్ణయించి రూ.200 నుంచి 220 రూపాయల వరకు అమ్ముతూ మందు బాబుల జేబులు గుల్ల చేస్తున్నారు.

వైన్స్ షాపుల ఆగడాలకు అడ్డుకట్టేది..?

వైన్స్ షాపు యజమానులే ఎక్సైజ్ శాఖ అధికారులై బెల్ట్ షాపులపై దాడులు చేస్తూ మద్యం బాటిళ్లను పట్టుకుపోతున్నరని బెల్ట్ షాపు నిర్వాహకులే చెబుతుండటం గమనార్హం. ఇదిలా ఉంటే మండల పరిధిలో ఉన్న బెల్ట్ షాపు యజమానులు వేరే ప్రాంతం నుంచి మద్యం తీసుకువస్తే అంతే సంగతి! ఆ షాపులపై వైన్ షాపు యజమానులకు సమాచారం అందించిన వెంటనే బెల్ట్ షాపులపై దాడి చేసి మద్యం సీసాలను పట్టుకపోవడం పరిపాటీగా మారింది. బెల్ట్ షాపులపై దాడి చేసి పట్టుకున్న మద్యం సీసాలను ఆరు నెలల తర్వాత లెక్క ప్రకారం పై అధికారుల అదేశాల మేరకు ధ్వంసం చేయాలి. కానీ ఎక్సైజ్ శాఖ దాడిలో పట్టుబడిన మద్యంను లెక్కల ప్రకారం ధ్వంసం చేయకుండా తక్కువ విలువ ఉన్న మద్యాన్ని ధ్వంసం చేసి లెక్కల్లో మాత్రం సరిగ్గా చూపుతున్నారు. తొర్రూరు పట్టణంలోని ఓ రెండు వైన్స్ షాపుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాథుడే కరువైపోయాడని మందుబాబులు బాధపడుతున్నారు. ఈ సిండికేట్ దందాలో ఎక్సైజ్ అధికారులకు వాటాలు ఉండడమే కారణమని వారు ఆరోపిస్తున్నారు. రెండు వైన్ షాపులను ప్రత్యేకంగా మద్యం అక్రమ రవాణాకు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వైన్స్ షాపులు అక్రమ సిండికేట్ దందా చేస్తున్నారని తెలిసిన స్థానిక ఎక్సైజ్ అధికారులు మాత్రం మౌనం వహించడం విశేషం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలు అతిక్రమిస్తున్న వైన్స్ లపై తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

- 18 మంది దుర్మరణం

- ట్యాంకర్ ను ఢీకొన్న డబుల్ డెక్కర్ బస్సు

అక్షర దర్బార్, లక్నో: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో పాల ట్యాంకర్‌ను డబుల్ డెక్కర్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సులో ఉన్న 18 మంది దుర్మరణం చెందారు. పలువురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తుంది. తెల్లవారు జామున 5.15 గంటల సమయంలో లక్నో–ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఉన్నావ్ పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను బస్సు నుంచి బయటికి తీసుకొచ్చి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. బస్సు బీహార్ నుంచి ఢిల్లీకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసింది. కాగా గాయపడిన వారికి బంగార్‌మావ్ సీహెచ్‌సీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బస్సు

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

జీపీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య

అక్షర దర్బార్, నెక్కొండ : సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి జీపీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య కోరారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై (సిఐటియు) అఖిలభారత పిలుపుమేరకు "డిమాండ్స్ డే' సందర్భంగా డిప్యూటీ తహ సిల్దార్ పల్లకొండ రవి గారికి వినతిపత్రం సమర్పించినారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఏర్పడిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పది సంవత్సరాలు కార్మికుల హక్కుల మీద దూకుడుగా వ్యవహరించి మూడోసారి అధికారంకు రావడం జరిగింది .పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు ప్రతి నెల చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో చెలకలపల్లి వీరస్వామి మండల ప్రధాన కార్యదర్శి రామానుజం వెంకటేశ్వర్లు మేరకు మదార్ ఈదునూరి సాయిలు సింగం హైమ ఎస్ యాకయ్య బస్కె శ్రీనివాస్ కనకం కృష్ణ బిక్షపతి సింగం ఉపేంద్ర జంజాల సబిత బుజ్జమ్మ యాగలక్ష్మి నాగమ్మ యాక లక్ష్మి పున్నం వెంకన్న సంపత్ నాగేష్ ఆది రెడ్డి మస్తాన్ జయరాజు కనకం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న పంచాయతీ కార్మికులు

షిర్డీ సాయి ఆలయ కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, మల్హర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామ పరిధిలోని షిర్డీ సాయిబాబా ఆలయ నూతన కమిటీని ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షిర్డీ సాయి బాబా ఆలయ వర్కింగ్ ప్రసిడెంట్‌గా బత్తుల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా జనగాం బాపు, జంగిడి శ్రీనివాస్ ఎన్నికవ్వగా ప్రధార కార్యదర్శిగా జంగిడి సమ్మయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోలేటి రాజబాబు, జనగాం శంకర్ ఎన్నికవ్వగా కోశాధికారిగా ఉప్పట్ల ప్రభాకర్, ముఖ్య సలహాదారులుగా జనగాం పోచయ్య, వాల యాదగిరి రావు ఎన్నికయ్యారు. మీడియా ఇంచార్జ్, ప్రచార కార్యదర్శి బాలాజీ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆలయ కార్యవర్గ సభ్యులు మంథని బుచ్చయ్య, గుర్రం సారయ్య, అక్కనవేని మాంతయ్య, మద్దెల లక్ష్మణ్, భూక్య ప్రశాంత్, రౌతు భీమయ్య, అక్కినవేని శ్రీనివాస్, తోట రమేష్, నారా లింగయ్య, ఉప్పట్ల రాజలింగు, కామ వెంకటేష్, తోట రాజయ్య, బాలాజీ దేవేందర్, పిల్లమారి వెంకట స్వామి, లావుడియా రవీందర్, ఇండ్ల శివ సారయ్య, కడారి శ్రీధర్, గుంటోజి అరుణ్, తోట సత్యనారాయణ రావు, తోట రాజేశ్వరరావు, అక్కినవేని సమ్మయ్య, తొగరి శంకర్ ఎన్నికయ్యారు. ఆలయ అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని షిర్డీ సాయిబాబా ఆలయ నూతన కమిటీ సభ్యులకు తెలిపారు.

నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు

తహసీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న ఆశ వర్కర్లు

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అంబపల్లి, కాలేశ్వరం పీహెచ్ సి పరిధిలోని ఆశా వర్కర్లు స్థానిక తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ కు వినతిపత్రం అందజేశారు ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ కేటాయించి ప్రైవేటీకరణ చేయకూడదని, ఆశాలకు నష్టం కలిగించే పరీక్ష కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని. 45వ ఐఏఎస్ సిఫారసులు అమలు చేసి ఆశాలకు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26000వేలు పీఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధత కలిగించాలని, నెలకు పదివేల పెన్షన్ ను, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4వ లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రాష్ట్రంలో 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని జిల్లా కార్యదర్శులు బొడ్డు స్మరణ, కుమ్మరి రాజులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- 15 మంది అధికారులకు స్థాన చలనం
- అదనపు డీజీపీగా మహేష్ భగవత్
- గ్రేహౌండ్స్ ఏడీజీగా స్టీఫెన్ రవీంద్ర
- ఏసీబీ డైరెక్టర్ గా తరుణ్ జోషి
- రాచకొండ సీపీగా సుధీర్ బాబు
- మెదక్, వనపర్తి జిల్లాలకు కొత్త ఎస్పీలు

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణలో మరోసారి భారీగా ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. రాష్ట్రంలో 15 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త డీజీపీగా జితేందర్ బాధ్యతలు చేపట్టిన కాసేపటికే 15 మంది ఆఫీసర్లు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. హైదరాబాద్ జోన్ ఐజీగా సత్యనారాయణ, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి తదితరులు వివిధ శాఖలకు బదిలీ అయ్యారు. రైల్వేస్, రోడ్ సేఫ్టీ అదనపు డీజీపీగా ఉన్న మహేశ్ భగవత్‌ను శాంతిభద్రతల అదనపు డీజీపీగా నియమించారు. హోంగార్డులు, ఆర్గనైజేషన్ అదనపు డీజీగా స్వాతి లక్రాను, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీగా స్టీఫెన్ రవీంద్రను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తరుణ్ జోషి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్, సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కమిషనర్ గా నియమితులయ్యారు.

బదిలీ అయిన ఐపీఎస్ లు

1. హైదరాబాద్ జోన్ ఐజీగా సత్యనారాయణ
2. ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి
3. గ్రేహౌండ్స్ ఏడీజీగా స్టీఫెన్ రవీంద్ర
4. పోలీస్ పర్సనల్ ఏడీజీగా విజయ్ కుమార్
5. హోంగార్డ్స్ ఏడీజీగా స్వాతి లక్రా
6. లా అండ్ ఆర్డర్ ఏడీజీగా మహేష్ భగవత్
7. రాచకొండ సీపీగా సుధీర్ బాబు
8. డీఎస్పీ బెటాలియన్ ఏడీజీగా సంజయ్ కుమార్ జైన్
9. రైల్వేస్ ఐజీగా రమేష్ నాయుడు
10. వనపర్తి ఎస్పీగా గిరిధర్
11. సౌత్ వెస్ట్ డీసీపీగా చంద్రమోహన్
12. మెదక్ ఎస్పీగా ఉదయ్ కుమార్ రెడ్డి
13. మల్టీ జోన్ –1 ఐజీగా చంద్రశేఖర్ రెడ్డి
14. సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ డీసీపీగా రక్షితా మూర్తి
15. హైదరాబాద్ ఈస్ట్ జోన్ డీసీపీగా బాలస్వామి.

విషపురుగు కుట్టి యువకుడు మృతి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని అంబటి పల్లి గ్రామానికి చెందిన రేవెల్లి దేవేందర్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం తన వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ భూమికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన దేవేందర్ కాలుకు మంట మండుతుందని తన కుటుంబ సభ్యులకు తెలుపగా గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడిని సంప్రదించగా విషపురుగు కుట్టినట్టు వైద్యుడు గుర్తించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటీన భూపాల పల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. దేవేందర్ తండ్రి రేవెల్లి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

రాష్ట్ర డీజీపీగా జితేందర్

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- 1992 ఏపీ కేడర్ కు చెందిన ఐపీఎస్ అధికారి జితేందర్
- ఉద్యమ సమయంలో వరంగల్ డీఐజీగా సేవలు
- హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా రవిగుప్తా బదిలీ

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను నియమితుల య్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ రవిగుప్తాను హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ చేసింది. డీజీపీ నియామ కంపై మంగళవారమే ఉత్తర్వులు రావాల్సి ఉన్నప్పటికీ

వరంగల్ కు సురిచితుడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ పర్యటన కారణంగా బుధవారానికి వాయిదా పడింది. జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఏపీ కేడర్‌కు ఎంపిక య్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పని చేశారు. అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తిం చారు. మహబూబ్ నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా పని చేశారు. అనంతరం ఢిల్లీ సీబీఐలో, 2004 నుంచి 2006 వరకు గ్రేహౌండ్స్‌లో పని చేశారు. ఆ తర్వాత డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పని చేశారు. ఆ తర్వాత వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసా గారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన వరంగల్ డీఐజీగా విధులు నిర్వహించారు. తద్వారా

ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజలకు జితేందర్ సుపరిచితులు కావటం విశేషం. ఏపీ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా పని చేశారు. తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీఐజీగా, జైళ్ల శాఖ డీజీగా పని చేశారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యద ర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబర్‌లో పదవీ విరమణ చేయనున్నారు. డీజీపీగా ఆయన 14 నెలలు కొనసాగే అవకాశముంది.

రైల్వే లైన్ , కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లాలో రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఏఎస్ ఆర్ గార్డెన్ లో బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య విజయోత్సవ– అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భూపాలపల్లి – హైదరాబాద్ హైవేలో ఇండస్ట్రీ యల్ కారిడార్, ఎకనామికల్ కారిడార్ తీసుకువచ్చేం దుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో శాసనసభ, సింగరేణి గుర్తింపు సంఘం,

లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరి గిందని తెలిపారు. నియోజకవర్గంలో మట్టి, మొరం, ఇసుక అవసరం ఉన్న వారు నిర్భయంగా ట్రాక్టర్ తో తీసుకెళ్లండి అని సూచించా రు. కార్యక్రమంలో స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఓబీసీ సెల్ జాతీయ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సహ చట్టం మండల కన్వీనర్ గా దొడ్ల అశోక్

అక్షర దర్బార్,మహాదేవపూర్: సహా చట్టం మహాదేవపూర్ మండల కన్వీనర్ గా కుదురుపల్లి గ్రామానికి చెందిన దొడ్ల అశోక్ ను నియ మించినట్లు కాటారం డివిజన్ ఆర్టిఐ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ తెలిపారు.కో కన్వీనర్ గా కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా రమేష్, శ్రీనివాసు లను యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ భూపాలపల్లి అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఆదేశాల మేరకునియమించినట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన దొడ్ల అశోక్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అడ్డుకట్ట వేసేందుకు అవినీతి అధికారుల భరతం పట్టేలా పనిచేస్తానని ఆయన అన్నారు రణం తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మలహర్ మండల కార్యదర్శి బండి సుధాకర్ పాల్గొన్నారు.